నరేశ్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

నరేశ్‌రెడ్డికి నివాళి

మరిపెడ, అక్టోబర్ 15 : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నూకల నరేశ్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. ఆయన స్వగ్రామం పురుషోత్తమాయగూడెంలోని ఏరువాక వ్యవసాయక్షేత్రంలో మంగళవారం కుటుంబ సభ్యులు, బంధువులు దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరయ్యారు. నరేశ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, దయాకర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, వద్దిరాజు రవిచంద్ర, బండా ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు పాల్గొన్నారు. అలాగే మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, మాజీ ఎంపీలు నామా నాగేశ్వర్‌రావు, సీతారాంనాయక్, ఎమ్మెల్యేలు రాంచంద్రూనాయక్, మురళీనాయక్, వెంకట్రావు, కనకయ్య, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీనారాయణ తదితరులు నివాళులర్పించారు.

ధ్వజస్తంభాన్ని శుద్ధి చేస్తున్న వేదపండితులు

ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ పూజలు ప్రారంభం

గార్ల, అక్టోబర్15: మండలంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని మంగళవారం వేదపండితులు ప్రారంభించారు. వేదపారాయణం, యాగశాలలో ద్వారాతోరణ పూజ, విశేష హోమాలు, ధ్వజస్తంభానికి మంత్రక్షీర తర్పణం తదితర పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పులి గోపాల్‌రెడ్డి, ప్రమీలాదేవి దంపతులు, రమేశ్‌బాబు, మల్లం నరేందర్, శ్రీనివాస్ గుప్తా, కందునూరి ఉపేందర్, వేణుగోపాల్‌కవిత, కుటుంబరావు కనకమ్మ, లక్ష్మణ్‌నాయక్, భారతి దంపతులు, రమేశ్ పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.

తొర్రూరులో ఐదుగురికి కుక్కకాటు

తొర్రూరు, అక్టోబర్ 15: తొర్రూరు పట్టణంలో మంగళవారం ఐదుగురు కుక్కకాటుకు గురయ్యారు. అంబేద్కర్ కాలనీలో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేసి కనిపించిన వారిపై దాడి చేశాయి. మూరగుండ్ల రుద్రదీప్ (నాలుగేళ్లు),లాదేళ్ల హర్షిత (నాలుగేళ్లు), మంగళపల్లి తరిష్మా (మూడేళ్లు) , మోతెం ఉప్పమ్మ (45), మంగళపల్లి అనిల్ (33) కుక్కకాటుకు గురయ్యారు. వీరు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా, యాంటి రాబిస్ ఇంజెక్షన్లు ఇచ్చారు. ముగ్గురు బలమైన గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఏరియా వైద్యశాలకు తరలించారు.

గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

కురవి, అక్టోబర్ 15 : గిరిజన సంఘం రాష్ట్ర సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్ అన్నారు. మంగళవారం కురవి మండలం హత్యాతండాలో గిరిజన సంఘం రాష్ట్ర సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాఉద్యమాల సారథి, గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకుడు గుగులోత్ ధర్మానాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి సమ్మేళనాన్ని వచ్చే నెల 5,6వ తేదీల్లో ఖమ్మం భక్త కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కిషన్‌నాయక్, మండల అధ్యక్షుడు దేవానాయక్, ఉపాధ్యక్షుడు కిషన్‌నాయక్, లింగానాయక్, హరినాయక్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★PHARMACY BOYS (మందుల షాపు), OT BOYS (ఆపరేషన్ థియేటర్), SUPERVISIORS (Administrators) & LAB TECHNICIANS కావలెను. సంప్ర : గార్డియన్ హాస్పిటల్, వరంగల్. 2 to 4 PM.
NTW-0436

LOST OF PASSPORT
★I MOHAMMED AMEENUDDIN S/o MOHAMMED MOINUDDIN, I have lost my PASSPORT No. A4762484, while shifting my house from Reddy colony to Kumarpally on 14-06-2024 if any one see my passport please inform R/o. H.No. 4-4-58, Kumarpally, hanamkonda, 506001.,Telangana.
NTW-000

CHANGE OF NAME
I, ABDUL MASOOD S/o ABDUL HUSSAIN Residing at H.No. 15-2-368/1, Rangampet, Hanumakonda, Warangal declare that Changed my name from ABDUL MASOOD to ABDUL MASOOD MOHD.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

కురవిలో గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

కురవి, అక్టోబర్ 15 : దసరా సెలవులు ముగించుకొని పాఠశాలలకు వస్తున్న విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఆశ్రమ హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా సెలవులు ముగించుకొని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తున్న విద్యార్థులు ఇబ్బందిపడకుండా సకల సౌకర్యాలు కల్పించాలని వార్డెన్లు, ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యం, పరిశుభ్రతపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేకాధికారులు ప్రతి రోజూ పాఠశాలలు, వసతి గృహాల్లో తనిఖీలు నిర్వహించాలన్నారు. విద్య, వైద్యం నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

తొర్రూరు డిపోకు రూ.1.46కోట్ల ఆదాయం

ఉమ్మడి జిల్లాలోనే ప్రథమ స్థానం

తొర్రూరు : దసరా, బతుకమ్మ పండుగ ఆర్టీసీకి పుల్ గిరాకీని తెచ్చిపెట్టింది. పండుగ రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపడంతో ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడంతోపాటు ఆర్టీసీకి లాభాల పంట పండింది. ఈ నెల 3 నుంచి 14 వరకు మొత్తం 87వేల మందిని ఆర్టీసీ బస్సులు తమ గమ్యస్థానాలకు చేర్చాయి. దీంతో రూ.1.46కోట్ల ఆదాయం వచ్చినట్లు తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. దసరా ఆదాయంలో తొర్రూరు డిపో రాష్ట్ర స్థాయిలో 8వ స్థానం, ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు ఆమె తెలిపారు. సరాసరి కిలోమీటరకు సగటున రూ.44 ఆర్జించినట్లు వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే ఆదాయం పెరిగిందన్నారు. తొర్రూరు డిపో నుంచి దసరాకు 101 బస్సులు నడిపినట్లు తెలిపారు.

ముదిరాజులను బీసీ ఏ లోకి మార్చాలి

మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

మరిపెడ : ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ కోరారు. మంగళవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆయన మాట్లాడుతూ.. కుల గణనలో ముదిరాజ్‌లను ప్రత్యేకంగా నమోదు చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వ సబ్సిడీతో అనేక పథకాలను అందించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో 5వేలకు పైగా మత్స్య పారిశ్రామిక సంఘాల్లో 4500 సంఘాలకు అధ్యక్షులున్నారని, సంఖ్యకు అనుగుణంగా పదవులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, జిల్లా సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాంభద్రం, పెద్ది సైదులు, మండల బాధ్యులు ఉపేందర్, రాములు, ఆంజనేయులు, రమేశ్ పాల్గొన్నారు.

ఎస్టీ హాస్టల్‌లో 16 క్వింటాళ్ల బియ్యం మాయం

పొంతనలేని సమాధానం చెబుతున్న వార్డెన్

దంతాలపల్లి, అక్టోబర్ 15 : మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్‌లో 16 క్వింటాళ్ల బియ్యం మాయమయ్యాయి. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్‌ను తహసీల్దార్ చంద్రరాజేశ్వర్ తనిఖీ చేశారు. ఈ క్రమంలో స్టాక్ రూంలో బియ్యం కనిపించకపోవడంతో వార్డెన్‌ను నిలదీయగా పొంతన లేని సమాధానాలు చెప్పాడు. గత నెల 20న 25.40క్వింటాళ్ల బియ్యాం రాగా, అందులోనుంచి ఇతర హాస్టళ్ల నుంచి బదులుగా తీసుకొచ్చిన 16 క్వింటాళ్ల బియ్యాన్ని తిరిగి వారికి ఇచ్చినట్లు వార్డెన్ చెప్పాడు. కాగా, ఈ విషయంపై తహసీల్దార్ స్పాట్‌లోనే విచారణ చేపట్టారు. ఇతర హాస్టళ్ల నుంచి బియ్యం బదులు తెచ్చినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదు. దీంతో బియ్యం మాయమైనట్లు గుర్తించి కలెక్టర్‌కు నివేదిక ఇచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. అనంతరం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఏటీడీవో దేశిరాం హాస్టల్‌ను సందర్శించి బియ్యం మాయంపై విచారణ చేపట్టి, వార్డెన్ ఠాగూర్‌ను విధుల నుంచి తొలగించారు. పెద్దముప్పారం హాస్టల్ వార్డెన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

362 మందికి పాఠశాలల కేటాయింపు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 15 : డీఎస్సీ-2024లో ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం పట్టణంలోని ఫాతిమా స్కూల్‌లో కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు 362 మంది ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, పండిట్లు, పీఈటీలను వివిధ పాఠశాలలకు మెరిట్ ఆధారంగా కేటాయించి, అపాయిట్‌మెంట్ ఆర్డర్లను జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఈవో రాజేశ్వర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ మండల శ్రీ రాములు, సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్‌రావు, సౌన్స్ ఆఫీసర్ అప్పారావు, ఎంఈవోలు పాల్గొన్నారు.

ఎంపికైన టీచర్లకు అపాయింమెంట్ ఆర్డర్లను అందిస్తున్న జడ్పీ సీఈవో, డీఈవో

రోడ్డును చదును చేయించిన ఎస్సై

కొత్తగూడ, అక్టోబర్ 15 : మండలంలోని రామన్నగూడెం తండాకు వెళ్లే రహదారి కొత్రతండా కుంట వద్ద వర్షాలకు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిం ది. దీంతో కొత్తగూడ ఎస్సై కుశకుమార్ మంగళవారం తన సొంత ఖర్చుతో మట్టిపోయించి రోడ్డును చదును చేయించారు. దీంతో ఎస్సైని పలువురు అభినందించారు. కార్యక్రమంలో దేశ్య, భూక్యా రాజు, బాలు, భోజ్యానాయక్, నర్సింహ పాల్గొన్నారు.

న్యాయవాదికి పరామర్శ

కురవి, అక్టోబర్ 15 : మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది మేక సురేశ్‌రెడ్డి ఇటీవల మోకాలుకు శస్త్రచికిత్స చేయించుకొని తన స్వగ్రామానికి వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి మంగళవారం ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బోడ శ్రీను పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

కురవి(సీరోలు):కొద్దిరోజులుగా వాతావరణ మార్పుల కారణంగా వర్షాలు కురవడం, పగటిపూట ఉక్కపోత ఉండడంతో వరిపంటను ఆకుఎండు తెగులు, సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించామని సీరోలు వ్యవసాయాధికారి చాయారాజ్ అన్నారు. రైతులు పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు.

వీరభద్రుడి సన్నిధిలో పూజలు

కురవి : మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి, పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంకా భద్రీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నిమ్మ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, మహబూబాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

పరస్పర దాడిలో ఇద్దరిపై కేసు

గూడూరు : పరస్పరం దాడి చేసుకున్న ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు గూడూరు సీఐ బాబూరావు మంగళవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని అయోధ్యపురం జీపీ కార్యదర్శి అజ్మీరా కోటేశ్వర్, తేజావత్‌రాంసింగ్ తండాకు చెందిన బోడ బాలుకు సోమవారం రాత్రి గ్రామంలోని ఓ కూల్ డ్రింక్ షాపు వద్ద వాగ్వాదం జరిగింది. ఇది పరస్పర దాడులకు దారితీయడంతో ఇద్దరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బాలుడి అదృశ్యం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 15 : పట్టణంలోని బాలుడు అదృశ్యమైన ఘటన మంగళవారం జరిగింది. టౌన్ సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. పట్టణంలోని హనమంతుడి గడ్డకు చెందిన ఎండీ రజియా, భాష కొడుకు మస్తాన్ (15సంవత్సరాలు) సోమవారం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. బాలుడు ఆచూకీ తెలియకపోవడంతో తండ్రి భాష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. బాలుడు ఆచూకీ తెలిసిన వారు 8712656930 నంబరులో సంప్రదించాలన్నారు.

బాలుడు మస్తాన్

వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

గార్ల, అక్టోబర్15: హాస్టల్ విద్యార్థులపై వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ బాలికల వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. తరగతి గదులు, హాస్టల్ పరిసరాలు, వంటగది, కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. చుట్టుపు చూపుగా విధులు నిర్వర్తించే వార్డెన్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంద మంగమ్మ, తహసీల్దార్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

దంతాలపల్లి, అక్టోబర్ 15 : తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘం మండల గౌరవ అధ్యక్షుడు గుండగాని లింగన్న కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 19న అన్ని గ్రామాల్లోని గీత కార్మికులు జెండాలను ఆవిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యసలహాదారుడు కొత్త అంత్తయ్య, ప్రధాన కార్యదర్శి తండా రాములు, ఉపాధ్యక్షుడు చీకటి ఉప్పలయ్య, బుర్ర వెంకన్న, వీరన్న, శ్రీను, శ్రీరాములు, మత్తు, రామన్న పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమ నిధికి రూ. 5వేలు

డోర్నకల్ : డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు బండి నరసింహారావు మంగళవారం తన పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల విద్యార్థుల సంక్షేమ నిధికి రూ. 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ట్రస్ట్ చైర్మన్ అప్పిరెడ్డి, వైస్ చైర్మన్ మంజులత, కోశాధికారి వసంతరాణి, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రశ్నించే శక్తులు ఏకం కావాలి

కురవి, అక్టోబర్ 15 : ప్రశ్నించే ప్రగతిశీల శక్తులు ఏకమై ఫాసిస్ట్ శక్తులపై పోరాటం కొనసాగించడమే ప్రొఫెసర్ సాయిబాబాకు మనమిచ్చే ఘన నివాళి అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. కురవి మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లుగా ఈ దేశంలో ప్రశ్నించే కవులు, కళాకారులు, పౌర హక్కుల నేతలపై అర్బన్ నక్సలైట్స్, దేశద్రోహుల పేరుతో హతమార్చడం విడ్డూరమన్నారు. 90 శాతం అంగవైకల్యం కలిగిన ప్రొఫెసర్ సాయిబాబాపై ఉపా చట్టాన్ని మోపి పదేళ్లు నిర్బంధించడం నిజంగా భారత ప్రజాస్వామ్యానికి తలవంపులన్నారు. సాయిబాబా మరణం ముమ్మాటికీ రాజ్యం చేసిన హత్యేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, గ్రామ కార్యదర్శి తురక రమేశ్, దూదికట్ల సారయ్య, బొల్లం అనిల్, విజయ్, సురేశ్ పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 15 : పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ అప్లియేటెడ్ డిగ్రీ, పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ జిల్లా నాయకుడు డోలి సత్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని మదర్ థెరిస్సా సెంటర్‌లో డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను విడుదల చేయకపోవడంతో ప్రైవేటు కళాశాలలు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రైవేట్ కళాశాల యాజమన్యాలు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మండల వెంకన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని బట్టు అంజన్న స్మారక భవనం నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ఎమ్మార్వో సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పిందని, ఇప్పటికీ వాటి ఊసెత్తకుండా పేదప్రజలను మోసం చేస్తుందన్నారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి, పింఛన్ల పెంపు, ఇందిరమ్మ ఇండు, ఉద్యమకారులకు ఇంటి స్థలం తదితర హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి లింగన్న, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, పాపయ్య, సక్రు, సాయిలు, యాకయ్య, గణేశ్, వెంకన్న, యాకాంబరం పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పీఆర్టీయూ పోరాటం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 15 : పీఆర్‌టీయూ నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తున్నదని రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కంకరబోర్డ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో పీఆర్‌టీయూ ప్రత్యేక కృషి చేసిందన్నారు. పీఆర్టీయూ తరపున వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తాను నిలబడుతున్నానని, ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంకా భద్రీనారాయణ, ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీశ్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఉమ, గీత పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు నిత్యావసరాల పంపిణీ

బయ్యారం : బయ్యారం జీపీ కార్మికులకు ఎన్జీవోస్ స్వయం సేవా సంస్థ ఆధ్వర్యంలో మాజీ ఉపసర్పంచ్ వీరబోయిన కవిత ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 30మంది కార్మికులకు వివిధ రకాల వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ ఎంపీటీపీ మంగీలాల్‌నాయక్ పాల్గొన్నారు.

ఓవర్సీస్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్ : అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నర్మద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో విద్యనభ్యసించేందుకు షెడ్యూల్డ్ కులాల వారికి తెలంగాణ ప్రభుత్వం రూ.20లక్షలు స్కాలర్‌షిప్ అందజేస్తుందన్నారు. ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్, సింగపూర్ వంటి దేశాల్లో ప్రొఫెషనల్ కోర్స్‌లు చదివేందుకు అవకాశం ఉందని, 29 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

నిబంధనలు పాటించాలి

బయ్యారం, అక్టోబర్ 15: ఎరువులు, పురుగు మందుల విక్రయాల్లో దుకాణాల యజమానులు నిబంధనలు పాటించాలని ఏడీఏ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం ఆయన కొత్తపేటలోని ప లు షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. బి ల్ బుక్స్, ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్, స్టాక్ రిజిస్టర్లు, లైసెన్స్‌లు, ఈ పాస్ మిషన్ బ్యాలెన్స్‌ను పరిశీలించారు. ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు లేని నాలుగు షాపుల యాజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏవో రాంజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గంగారం : ధాన్యం కొనుగోలు సెంటర్లను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాము సూచించారు. మంగళవారం మండలంలోని కోమట్లగూడెంలో జీసీసీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీసీసీ అకౌంటెంట్ భూర్క యాకయ్య,గ్రామస్థులు వెంకన్న, దుర్గం కృష్ణ, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి మృతి

మహబూబాబాద్ రూరల్ :ఉరేసుకొని యువకుడు మృతి చెందిన ఘటన పట్టణంలో మంగళవారం జరిగింది. సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. పట్టణంలోని వడ్డెర కాలనీకి చెందిన మంజాల సత్తెమ్మ, వెంకటమల్లు దంపతుల కొడుకు సురేశ్ (30) కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కులమతాల మధ్య బీజేపీ చిచ్చు

మహబూబాబాద్ రూరల్ : బీజేపీ ప్రభుత్వం కుల, మతాల మధ్య చిచ్చుపెడుతున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కంకరమిల్లు తండాలో ఆయన మాట్లాడారు. కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న చట్టాలను సవరణ చేసి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సూర్ణపు సోమయ్య, సీతారాంనాయక్, వీరూనాయక్, కిరణ్, వీరన్న, రాంబాబు, పద్మ, భవాని, శంకర్ పాల్గొన్నారు.

వార్డులను అభివృద్ధి చేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 15 : మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులను అభివృద్ధి చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీ అ